


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 01 జూన్ 2025 పేజీలు : 8


## కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై...

# “చార్ పత్తా” సినిమా మొదలైంది

- నిర్మాత, దర్శకత్వం కాంగ్రెస్ పార్టీదే
- 6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించేందుకు కొత్త ఎత్తుగడ
- ఆ పార్టీతో బీఆర్ఎస్ పొత్తు ప్రసక్తే లేదు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 31 :** కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా ‘చార్ పత్తా’ సినిమాను నడిపిస్తోందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని ఇట్లా డ్రామాలతో సాధించేదేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘో రంగా విఫలమైం దని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండటంతో వాళ్ల ద్రుష్టిని మళ్లించేందుకు ఇట్లాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. ఈరోజు కరీంనగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో, చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో, బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....గతంలో కరీంనగర్ లోని అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ప్రశాంతనగర్ లోని వడ్డెర బస్తీలో 13 గుడిసెలు పూర్తిగా, మరో 12 గుడిసెలు పాక్షికంగా దగ్ధమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కేంద్ర మంత్రితోపాటు నాటి మేయర్ సునీల్ రావు బాధితులను పరామర్శించి తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేశారు. అందరికీ నిత్యావసర వస్తువులన్నీ అందించారు. అట్లాగే ఇండ్లు నిర్మించుకో వడానికి ఆర్ధిక సాయం అందించారు. ఈరోజు వారి బతుకు దెరువుకు అవసరమైన 13 డ్రిల్లింగ్ మిషన్లను ఎంపీ లాడ్స్ నుండి కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేశారు.గంగాధర మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.2.63 కోట్ల వ్యయం తో 23 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినం. అందులో భాగంగా రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి -2లో

# సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు



- పారిశుద్ధ్యం, శుభ్రమైన తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలి
- ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 31 :** వానాకాలం ప్రారంభమైన నేప థ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అధికా రులు అప్రమత్తంగా ఉండాలని, నివారణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం చారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం లో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నా రు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యం పై తగిన దృష్టి పెట్టాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షించి క్లోరినేషన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి కలుషితం కారణంగానే ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. గత సంవత్సరం ఎక్కువ వ్యాధులు ప్రబలిన గ్రామాలు, వార్డులను గుర్తించి ఈ సీజన్లో జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డెంగీ కేసులు నమోదు అయితే ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబల కుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సభ ద్వారా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తృత అవగా హన కల్పించాలన్నారు.

**“వనమహెూత్సవం” విజయవంతం చేయాలి**

జిల్లాలో అనువైన అన్ని ప్రదేశాల్లో మొక్కలు నాటి మన మహెూత్సవం కార్యక్రమాన్ని విజయవంతం-2లో

## ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల

# మూడవ దశ వృత్యంతర శిక్షణ



చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 31 : ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మూలమని, వారు పోషించే పాత్ర చాలా విశిష్టమైనదని కరీంనగర్ జిల్లా విద్యాధికారి శ్రీరాంమొండయ్య, అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత వ్యవస్థాపకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ డా. వి.నరేందర్ రెడ్డి , కోర్స్ సమన్వయకర్త అశోక్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశా లలో గత ఐదు రోజులుగా నిర్వహింపబ డుతున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో వెలవడుతున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం అన్ని విషయా లను నేర్చుకోవడమే కాకుండా వాటిని విశ్లేషణాత్మకంగా సమగ్రంగా అమలు పరిచి విద్యార్థుల సర్వతోముఖివృద్ధికై కృషి చేయాలని వారు చెప్పారు. ముఖ్యం గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ఉపాధ్యాయుల అభివృద్ధికై అనేక నిధుల ను కేటాయిస్తూ పాఠశాలలో ఈ అవకా శాన్ని మనమందరం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎటువంటి లోటు లేకుండా గత మూడు దఫాలలో ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం వారు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడంతో పాటు కరీంనగర్ జిల్లా పరిపాలన అధికారి పమెల సత్పతి ప్రోత్సాహంతో నరేందర్ రెడ్డి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాలను చాలా జయప్ర దంగా నిర్వహించు కోవడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. ప్రతి -2లో

# ప్రతి ఒక్కరి కృషితోనే పుష్కరాలు విజయవంతం



- కని విని ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు ఏర్పాట్లు
- మంత్రి శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (భూపాలపల్లి)మే 31 :** ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే చేస్తుందని ఆచరణలో ఎట్టాల్సింది అధికారులేనని, మీలాంటి అధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే అది అమలు అవుతుందని నిరూపించారని, పుష్కరాలు వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినట్లు తెలిపారు.రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి పుష్కరాల’ నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుని నిర్వహించినట్లు తెలిపారు. పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేం దుకు ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిజానికి పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, ఏ చిన్న పొరపాటు జరిగినా, నిర్లక్ష్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదని -2లో

## సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 31 :** అధిక వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ఎక్కువగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి సూచించారు.శనివారం మండల పరిషత్ కార్యాలయం లో డా అంజీత్ రెడ్డీ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి సమక్షంలో సంబంధిత శాఖల సిబ్బందితో సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ మేరకు మండల వైద్యాధికారి అంజీత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు, పిల్లలకు అంటు వ్యాధులు త్వరగా ప్రబలే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండలన్నారు.తగు జాగ్రత్తలు తీసుకునేలా గ్రామాధికారులు, ఆరోగ్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని రక్షిత మంచినీటినీ లేదా కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని వేడిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకొని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.పరిసరాలలో నిలువ నీరు ఉండడం వల్ల దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున నిలువ నీరు పరిసరాలలో లేకుండా చూడాలని దోమల వల్ల మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా,మెదడు వాపు లాంటి వ్యాధులు ప్రభలుతాయని ఫ్రైడే,డ్రై డే గా పాటించాలన్నారు.క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాదులు వాటి నివారణపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామాలలో ఎవరైనా జ్వరంతో బాధపడుతున్న వారు ఉంటే రక్త నమూనాలను సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని గ్రామ ఆరోగ్యసిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో మండల పరిధిలోని యంఎల్ హెచ్ పిలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, పంచాయత్ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

**మొదటి పేజీ తరువాయి...** చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వన మహోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా జూన్ మొదటి వారం నుండి జిల్లాలో మొక్కల పెంపకానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, ఇతర అనుమైన చోట్లలో విస్తృతంగా మొక్కలు నాటాలని అన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, అన్ని శాఖల అధికారులు నిర్దిష్ట లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడం లో భాగస్వాములు కావాలని అన్నారు. మునగ, జామ, బొప్పాయి, నిమ్మ వంటి మొక్కల తో పాటు కానుగ మొక్కలు, వివిధ రకాల పండ్ల మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చివేస్తున్న సమయంలో ఏపుగా పెరిగిన చెట్లు కూడా ఆహుతి అవుతున్నాయని, దీని నివారణకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అవసరమైన మొక్కలను సరఫరాకు సిద్ధం చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.

**రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు**

జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రోటోకాల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరించే వివిధ శాఖల శకటాలు, స్టాళ్ల ప్రదర్శన చేయాలని ఆదేశించారు. వేడుకలకు వచ్చిన ప్రజలకు తాగునీటి సరఫరా చేయడంతో పాటు వైద్య బృందం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, డీఎఫ్ఓ బాలమణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై...

**మొదటి పేజీ తరువాయి....**
ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. అట్లాగే రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లెలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 33 లక్షల కోట్ల నిధులతో చేపట్టిన హైలెవెల్ బ్రిడ్జి పనులకు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గంలో 2.64 కోట్ల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 23 గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ప్రజల ఇబ్బందులను గుర్తుంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తున్నాం. అందులో భాగంగానే రూ.30 లక్షలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ని ప్రారంభించుకున్నాం. రాబోయే రోజుల్లో సీఆర్ఐఎఫ్ నిధులతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తాం. ఇక ఇతర విషయాల్లోకి వస్తే...పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాం. బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014లో బీజేపీ ఇచ్చిన హామీని మోదీ నెరవేరుస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్పీ) పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన ధరల ప్రకారం, వడ్లకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు 69 రూపాయలు పెంచారు. పెంచిన ధరతో కలిపి సాధారణ వడ్లకు %మీరా% 2,369 రూపాయలు, 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు 2,389 రూపాయలైంది. యూపీఏ హయాంలో వడ్లకు కనీస మద్దతు ధర రూ.1310 ఉంటే...మోదీ హయాంలో రూ.2389లకు పెరిగింది. అంటే గతంలో ఇచ్చిన హామీ మేరకు %మీరా% 81 శాతం పెంచారు. వీటితోపాటు పత్తి 589 రూపాయలు, నువ్వులు రూ. 579 రూపాయలు, మొక్కజొన్న 2,400 రూపాయలదాకా కనీస మద్దతు ధర పెంచినం.. నూనెగింజల విషయానికొస్తే పల్లీలకు 480 కు, సన్ ఫ్లవర్ కు 441, సోయాబీన్ కు 436 ల చొప్పున కనీన మద్దతు ధర పెంచినం. పప్పుధాన్యాల విషయానికొస్తే కందులకు 450, పెసరపప్పుకు 86లు, మినుములకు 400 రూపాయలు అదనంగా ఎమ్మెస్పీ పెంచినం. మోదీ ప్రభుత్వం వచ్చాక వడ్లకు 81 శాతం, జొన్నలకు 147 శాతం, సజ్జలకు 122 శాతం రాగులకు 226 శాతం, మొక్కజొన్నకు 83 శాతం, పెసర్లకు 95 శాతం, పల్లీలకు 82 శాతం కనీస మద్దతు ధర పెరిగింది.వీటితోపాటు యూరియా ధర మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ ఆ భారమంతా కేంద్రమే భరిస్తూ రైతులకు సబ్సిడీపై అందిస్తూ రైతులకు ఒక్కో ఎకరానికి 18 నుండి 20 వేల రూపాయలదాకా పెట్టుబడి భారాన్ని తగ్గించింది.
ఇగ పండించిన వడ్లను పూర్తిగా కేంద్రమే కొనుగోలు చేస్తోంది. గత పదేళ్లలో వడ్ల కొనుగోలు కోసమే దాదాపు 2 లక్షల 29 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.రాబోయే రోజుల్లో రైతులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. వానలతో పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోతుంటే కనీసం టార్పాలిన్లు కూడా ఇయ్యకుండా రైతులను వేధించిర్రు. తాలు, తడిసిన వడ్లని సాకు చూపుతూ క్వింటాలుకు పది కిలోలదాకా కటింగ్ చేసి రైతులను దోచుకున్నరు. ఇగ బోనస్ పైసలిస్తమన్నరు. ఇంతవరకు నయాపైసా ఇయ్యలే. అసలు వడ్ల కొనుగోలు పైసలే ఇంతవరకు రాలేదని రైతులంతా మొత్తుకుంటున్నరు.

# ప్రతి ఒక్కరి కృషితోనే...

**మొదటి పేజీ తరువాయి...**
పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉంది పనులు చేయడానికి ఆటంకం ఏర్పడింది, అయినా ఇంజినీరింగ్ అధికారులు పనులను.పూర్తి చేశారని అభినందించారు. మనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉంది అయినా మీరంతా కష్టపడి ఒకరికొకరు సమన్వయం చేసుకుని... ఒక టీం వర్క్ లా పనిచేసి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి... ఆ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే అందుకు కారణం మీరేనని, మీరు పడిన శ్రమ మీరు చూపిన చొరవ విజయానికి కారణం అయ్యాయన్నారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశనంలో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని, పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
భద్రత, నీటి సరఫరా, అన్నదానం, మెడికల్ సౌకర్యాలు, శౌచాలయాలు, విద్యుత్, పారిశుధ్యం, మీడియా కవరేజి ఇలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేశారన్నారు.యంత్రాంగం కృషి వల్లే తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహించిన "సరస్వతి నవరత్న మాలా హారతి" కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు 10 కోట్ల ఆదాయం వచ్చిందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని వినియోగించుకొని లక్షలాది మంది సోదరీమణులు పుష్కరాలకు విచ్చేశారని అన్నారు. 12 రోజుల పాటు దాదాపు 9 వేల ట్రిప్పులు బస్సులు నడిచాయని తెలిపారు. కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, చిన్న చిన్న అంశాలను భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారని, అయినా భక్తులు అవన్నీ ఏమి పట్టించుకోకుండా లక్షలలో పుష్కర స్నానాలు చేశారని అన్నారు. మీడియా మిత్రుల సహకారం గురించి ఈ రోజు ప్రత్యేకంగా చెప్పుకోవాలని, ఎప్పటి కప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ సహకారం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. స్వచ్ఛంద సంస్థల కృషి ప్రశంసనీయం. వారికి ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు.ఇది మొదటి అడుగు మాత్రమేనని రానున్న గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ విషయంలో అసలు రాజీ పడబోమని, ఈ పుష్కరాల్లోని లోటుపాట్లను గుర్తించి అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని అన్నారు. ముఖ్యంగా యంత్రాంగం యొక్క పాత్ర చాలా కీలకమని ప్రభుత్వం మీ వెంట ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారుకాళేశ్వరానికి వెళ్లే జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామని అన్నారు.ఓవైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే తొలిస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఉచిత బస్సు, 200 లోపు యునిట్లు ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి లాంటి అనేక ప్రతిష్ఠాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామని, అయినా... కొందరు పనిగట్టుకొని మేం ఏమి చేయడం లేదంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ పుష్కరాల స్ఫూర్తితో అధికారులు మరింత జోష్ తో... టీం వర్క్ తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆలోచనలు, ప్రాధాన్యాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అభినందించారు. ప్రమాదంలో మరణించిన కొమరవెల్లి గ్రామస్థులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల...

**మొదటి పేజీ తరువాయి.** ఉపాధ్యా యుడు సమాజంలో వెలవడుతున్న మార్పులకు అనుగుణంగా విషయాలు నేర్చుకొని వాటిని చక్కగా అమలు పరచడమే కాకుండా వాటిలోని విషయాలను విద్యార్థులకు తుచ తప్పకుండా సముచితంగా తెలపాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ పమెల సత్పత్తి సారథ్యంలో నెలరోజులుగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు అన్ని రకాలుగా వసతులు కల్పిస్తూ మూడు దశల్లో విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. ఉపాధ్యాయులు సమాజంలో అనేక మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని మరియు నేటి పోటీ ప్రపంచంలో వారి యొక్క పాత్ర ఎనలేనిదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ ప్రతి ఒక్కరూ మార్పులు గ్రహించి చక్కటి ప్రణాళికలతో విజయ పథాన పయనించాలని కోరారు. ఉపాధ్యాయలను మాత్రమే విద్యార్థులు ఆదర్శంగా తీసుకుంటారని ఉపాధ్యాయులందరూ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ నవసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు.

# దుబార వద్దు సహాయం చేయటం ముద్దు

**-ఆదర్శంగా నిలిచిన యువకుడు పిట్టెల వంశీ**
**-పుట్టినరోజు సందర్భంగా యువతి పెళ్లికి సహాయం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (31) :** యువత పుట్టిన రోజు, పెళ్ళి రోజు తదితర శుభకార్యల పేరిట ప్లెక్సిలు,టివి యాడ్స్ ,దావతులు తదిత జుల్సులు ,ర్యాలిలు చేస్తు లక్షల రుపాయలు వృదచేస్తు విలాసాలు చేస్తున్న ఈరోజు లలో తను పుట్టిన రోజు ఒక్కమంచికార్యక్రమం చేసి తనకున్న స్తోమతలో ఒక కుంటుబనికీ ఎంతో కోంత ఉపయెగ పడాలనే సదుద్దేశంతో ముందుకు వచ్చి సహయం చేసి పలువురి అదర్శంగా నిలిచిన యువకుడు వివరాలోకెల్లితే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన యువకుడు పిట్టల వంశీ శనివారం పుట్టిన రోజు సందర్భంగా మేడిపల్లి మండలం కలికోట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పొన్నం నారాయణ గౌడ్ కూతురు వివాహం నిమిత్తం కట్లకుంట గ్రామంలో నిరుపేద అమ్మాయిపెళ్లికి సహాయంకోసం ఎదురు చూస్తున్నారని తెలుసుకొని స్వగ్రామం కు వైళ్ళి రూపాయలు 10 వేల ఆర్థికసాయం సహాయం కుంటుబనికీ అందచేసి తన ఉదరతను చాటుకోని పలువురి మన్ననలు పోందారు. ఈకార్యక్రమం శేఖర్ రుద్ర, శ్రీనివాస్ మద్దెల, గణేష్ , రాజ్ కుమార్ ,స్వామి, వినోద్ ,నందు, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్దుల సంఖ్య పెంపుకు సహకరించండి

**-ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (31) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బ గ్రామంలో శనివారం ముందస్తు బడిబాటలో భాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనతరం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల లో ఉన్న మౌళిక వసతులు ,ప్రభుత్వం అందచేస్తున్న ఉచిత పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం తదితర అంశాలను వివరించారు.పాఠశాల లో విధ్యర్దులు తగ్గుతున్నరని తమసహకారం అందించి విద్యార్థుల నమోదు కొరకు సహకారాన్ని అందిచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి రమేష్,మాజీ ఎంపిటిసి దేశెట్టి శాంతిజివన్,అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జాన శంకర్,తేలు నరేష్, ఉపాధ్యాయులు, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుళ్ళకోట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

**చురకలు విలేకరి ఎండపల్లి మే 31 :** ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో శనివారం రోజున పౌర హక్కులా దినోత్సవం సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్.ఆర్ ఐ పోడేటి అన్వేష్. వెల్గటూర్ ఏ.ఎం.సీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండటి గోపిక జితేందర్ రెడ్డి,మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సమ్మయ్య ఐకేపీ ఏపీఎం,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దళిత సంఘాల సీనియర్ నాయకులు మాట్లా డుతూ ఎస్ సీ.ఎస్ టీ.ల ప్రజల పట్ల అంటరానితనం వాటి నిర్ములన అంశాల పట్ల అధికారులు నాయకులు చేతన్య పరిచే విధంగా ఉండాలి కాని ఇటీవలే కాలంలో అధికారులు సైతం అక్కడక్కడా పౌరాహక్కులా దినోత్సవన్ని నమ్మామాత్రంగా నిర్వహిస్తున్నారని... కాని మన ధగ్గర ఈ రోజు గుల్లకోట లో మాత్రం ఊహించని రీతిలో అధికారులు అందరూ రావడం అనేది చాలా గొప్ప విషయంగా భవిస్తున్నాము అంటూ అలాగే గత కొన్ని ఏండ్ల కింద అస్పృష్యత అనేది తొలగించడం వలన డాక్టర్ బాబా సాహెబ్‌గారు రూపొందిం చినటువంటి రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా గత పార్లమెంట్ విధానాలు రాజ్యాంగం చట్ట సవరణ చేసి మల్లీ ఆర్టికల్ అస్పృశ్యత నీ ఆర్టికల్ ప్రకారం పొందు పరచడం జరుగగా ఈ అందరం కులం మతం తేడా లేకుండా కలిసి ఊపిరి పీల్చుకోవడం పట్ల భావి భారత పౌరుడిగా దళితులకు కూడా స్వేచ్ఛ జీవితంగా మారడం పట్ల ఈ రోజు యువత కూడా అన్ని రంగాల్లో



రాణించడం జరిగింది అంటూ మాట్లడారు... అలాగే స్థానిక మాజీ సర్పంచ్ సింహచలం, అమరగొండ గౌరయ్య గౌడ్. గొల్లపెల్లి సత్యం గౌడ్,పొన్నం నరేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ద్యావ మహిపాల్ రెడ్డిలు కూడ దళితుల అభ్యున్నతి పట్ల పెద్ద గ్రామమైన మేము అందరం కలిసికట్టుగానే ఉన్నటువంటి గ్రామం మాది వరుసలతో పిలుచుకునే మా గ్రామం.ప్రతి ఒక్కరు ఇదివరకు ఎటువంటి బేదాభిప్రాయాలూకూడా లేవని వారు మాట్లాడారు..ఈ కార్యక్రమంలో రామగిరి వెంకటేష్. ఉప్పులేటి లక్ష్మన్. జంగిలి. ఒరగంటి నగేష్.లచ్చయ్య. రామగిరి నవీన్. దావుల దామోదర్. రామగిరి శ్రవణ్. రామగిరి లచ్చయ్య దావుల లచ్చయ్య. చుంచు లింగయ్య.దావుల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**చురకలు విలేకరి ఎండపల్లి మే 31 :** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసు కుంటామని ఎండపల్లి మండల వ్యవసాయాధికారి కామల్ల మహేష్ తెలిపారు.శనివారంరొజున వెల్గటూర్ ఎస్ఐ ఆర్ ఉమాసాగర్ తో కలిసి మండలం లోని విత్తన ఎరువుల దుకాణాలను తనికి నిర్వహించారు. ఈ



సందర్భంగా విత్తనాల దుకాణాల్లో స్టాక్ రికార్డులు, విత్తన బిల్లులను పరిశీలించారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,పోలీస్ శాఖ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి ఎండపల్లి మే 31 :** గత కొద్ది రోజుల క్రితం సౌదిలో రోడ్ ప్రమాదం లో ఎండపల్లిమండలం కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ చనిపోయారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన హనుమాన్ కళాభక్త బృందం తరఫున 22000 రూపాయలను ఆర్థిక సహాయం అందించిఉదారత చాటుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని మాకు సహాయం చేసిన హనుమాన్ భక్తకల బృందానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక సాయం చేసినవారు గొనె గంగా రెడ్డి,గొనె మాధవ రెడ్డి,బొమ్మరవేణి రాకేష్, తొంటి ఎల్లయ్య,బురగడ్డ శ్రీనివాస్,తీగుల్లా లక్ష్మారెడ్డి,గాజుల రాజేశం,నడిమెట్ల సత్తయ్య,మేనేని దేవేందర్ రావు,నడిగొట్టు తిరుపతి,తాటికొండ కిషన్ రావు, అధికం రాజేశం,అమరగొండ లచ్చయ్య,గుండేటి తిరుపతి,గుండేటి శంకరయ్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాల పంపిణీ



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 31 :** కోరుట్ల మండలం మోహన్ రావుపేట రైతు వేదికలో శనివారం జరిగిన కార్యక్రమంలో నాగులపేట గ్రామ ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జీవాకర్ రెడ్డి,కోరుట్ల మండల ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ కృపాకర్, నాగులాపేట ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంతెన గంగ నర్సయ్య, మహమ్మద్ జనీల్, సింగిరెడ్డి నవీన్ రెడ్డి,తూర్తి రాజేశ్వరి, అవుట్ల కలవతి,మాజీ ప్రతినిధులు అరెల్లి వెంకటి, గ్రామకార్యదర్శి,సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్‌ను సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 31 :** కోరుట్ల మండల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్యను శనివారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి న్యాయమైన నిర్ణయాలు తీసుకోవడమే తన ప్రథమ కర్తవ్యమని, వృద్ధులు సామాన్యులు బలహీన వర్గాలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావ డానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీామ్, ప్రధానకార్యదర్శి నజుమోద్దీన్, కార్యదర్శి దండవేని వెంకటేష్, సహాయ కార్యదర్శులు చెట్మెల్లి రంజిత్ గుప్తా, ఏంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు రాలే...టవర్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంటా...

**-వాట్సాప్ గ్రూప్లో పెట్టిన వికలాంగుడు.. కౌన్సిలింగ్ చేసిన పోలీసులు**

**-ఇళ్లు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 31 :** ఇందిరమ్మ ఇళ్లు రాకపోవడంతో తాను టవర్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంటానని బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన చీర్నేని శ్రీనివాస్ అనే వికలాంగుడు శనివారం వాట్సాప్ గ్రూప్లో మేసేజ్ పెట్టాడు. దీంతో ఆ మెసేజ్ చూసిన బీర్పూర్ మండల పోలీసులు సదరు వికలాంగుడు చీర్నేని శ్రీనివాస్ ను పోలీష్ స్టేషన్కు పిలిచి కౌన్సిలింగ్ చేశారు. చీర్నేని శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు పక్కా ఇళ్లు లేకపోవడంతో తాను ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నానని, గ్రామంలో ఇండ్లు ఉన్న ఎందరికో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, తనకు మాత్రం ఇళ్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ విషయమై పలుమార్లు మండల అధికారులను కలిసిన స్పందన లేకపోవడంతో తాను వాట్సాప్ గ్రూప్లో మేసేజ్ పెట్టినట్లు తెలిపాడు. పోలీసులు శ్రీనివాస్ ను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు.

**ఇందిరమ్మ ఇంటి మంజూరుకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి హామీ...**

ఇందిరమ్మ ఇళ్లు రాకపోవడంతో తాను టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన చీర్నేని శ్రీనివాస్ అనే వికలాంగుడు శనివారం వాట్సాప్ గ్రూప్లో మేసేజ్ పెట్టడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్రెడ్డి స్పందించారు. వికలాంగుడైన చీర్నేని శ్రీనివాస్కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ముగిసిన వేసవి క్రీడా వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం

**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 31 :**

వెల్గటూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ,జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వాలీబాల్ శిక్షణ కేంద్రం శనివారం ముగిసింది. శిక్షకులు కాంపెల్లి సతీష్ మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగిన ఇట్టి శిక్షణ కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి 7 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సు గల 62 మంది బాలబాలికలు ఇట్టి శిక్షణ శిబిరంలో నెలరోజుల పాటు శిక్షణ పొందడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇట్టి శిక్షణ శిబిరం జరుగుతున్నన్ని రోజులు మాకు సహకరించిన డివైఎస్ఓ రవికుమార్ ,జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గురిజాల బుచ్చి రెడ్డి గారికి,క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేసిన గండ్ర విష్ణువర్ధన్ రావు ,పిల్లల యొక్క తల్లిదండ్రులకు, వెల్గటూర్ పిహెచ్ సి నుండి వచ్చిన ఆశావర్కర్లు విజయ,శారదలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది దొరిశెట్టి సురేష్,పెద్దూరి



భరత్ కుమార్, నక్క సురేష్,విష్ణుభక్తుల వెంకటేష్,బొమ్మకంటి కమలాకర్, గాజుల శ్రీనివాస్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు మూగల సంతోష్,ఆకుల సుమన్, లకుమల్ల సాయి,కొండ సాయినాథ్,మ్యకల వికాస్,అరవింద్, గుమ్ముల రాహుల్, మోతే సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 31 :** మహిళల రక్షణ,వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై, షీ టీం, భరోసా సెంటర్ యొక్క పనితీరు గురించి జిల్లా కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ , ధరూర్ క్యాంప్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భరోసా




కేంద్రం, షీ టీం సభ్యులు పిల్లలు, మహిళలు అనుభవించే వేధింపులు, హింసకు చట్ట పరంగా ఉన్న పరిష్కారాలను వివరించారు. అవసరమైనప్పుడు పోలీసుల సహాయాన్ని తీసుకోవాలంటూ సూచించారు. నేరుగా సంప్రదించలేనువారు షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలు, లైంగిక వేధింపుల నివారణ చట్టం, వంటి చట్టాలపై అవగాహన కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక అభివృద్ధికి మద్దతుగా ఉండాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఎస్.ఐ రవీందర్ , భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనూష , సపోర్ట్ పర్సన్స్ సుజాత ,సౌజన్య మహిళా కానిస్టేబుళ్లు, ఉధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు కోసం ప్రత్యేక చర్యలు

**-మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్**

**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 31:** విద్యార్థులు లేక మూతపడిన మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నమోదు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ తెలిపారు. మండలంలోని కుమ్మరి పల్లెలో స్థానికులతో కలిసి ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో



నాణ్యమైన విద్యను అందించేలా పటిష్టమైన చర్యలు చేపడతామని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. స్థానిక పాఠశాలను ఆదరించి బడిని పరిరక్షించుకోవాల్సిన గురుతర బాధ్యత స్థానికులపై ఉందని, బడిని తిరిగి ప్రారంభించేందుకు స్థానికులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని ఏర్పాట్లను పాఠశాలల్లో చేపడుతామని తెలిపారు. గ్రామంలో అంగన్వాడీలో ఐదేళ్లు నిండిన చిన్నారులతో సహా సుమారు 27 మంది ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నట్లు గుర్తించామని తెలిపారు. వీరందరిని ఇక్కడే చేర్పిస్తే ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పారు. కాగా గ్రామంలో చాటింపు వేసి, ప్రత్యేక సమావేశం నిర్వహించి, విద్యార్థులందరినీ ఇక్కడే చేర్పించేలా సహాయ సహకారాలు అందిస్తామని స్థానికులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విద్యాసాగర్,ఉప సర్పంచ్ ముచ్చర్ల తిరుపతి,వేల్పుల రవి, పాశిగామ ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేశ్వర్లు, పాఠశాల నాయకులు సత్యనారాయణ, స్థానిక యువజన, స్వశక్తి మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్లతోనే సత్వర న్యాయం



**చురకలు విలేకరి, మెట్పల్లి, మే 31 :** లోక్ అదాలత్ లతోనే సత్వర న్యాయం, సమ న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉందని, ఇట్టి కార్యక్రమం లో అధిక సంఖ్యలో సివిల్ మరియు క్రిమినల్ కేసుల్ని రాజీ ద్వారా పరిష్కారించుకోవడానికి పోలీసులు, న్యాయవాదులు సహకరించాలని కోరారు.ఈ సమావేశం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ, లోక్ అదాలత్ మెంబర్ జేడి సుధాకర్, న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి, పడిగేలా శ్రీనివాస్, గురిజెలా గోపి, మెట్ పల్లి, కోరుట్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మురికి నీరును మళ్ళించడానికి చర్యలు తీసుకోండి

**-డ్రైనేజీ సిస్టం, సిసి రోడ్డు ఏర్పాటు చేయండి**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్,మున్సిపల్ కమిషనర్ను కలిసి గోడును విన్నవించిన బొమ్మకల్ ప్రజలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 31 :** కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరు మానేరు వాగులోకి మళ్ళించడంతో తీవ్రసమస్యలుతలెత్తుతున్నాయని, ముఖ్యంగా వాగు సమీపాన ఉన్న బొమ్మకల్ ప్రాంత రైతులు పంట నష్టపోయే పరిస్థితులుతలెత్తయని , భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపిటిసి దాడి సుధాకర్ శనివారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ , కరీంనగర్ మున్సిపల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కరీంనగర్ పట్టణంలోని అనేక ప్రాంతాలలోని మురికి నీరు పూర్తిగా మానేరు వాగులోకి వస్తుందని , దీంతో మురికి నీరంతా వాగులోనే నిలిచి తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా, భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు . వాగు సమీపాన పంట పొలాలు కలిగిన రైతులు కుంటలుగా మారిన మురుగునీరు మీదుగా నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడి ప్రాంతంలోని మురికినీరు వాగులోకి ఇంకిపోవడంతో పంట పొలాల బావులు, బోర్ల నుండి వచ్చే నీరు కూడా కలుషితమై దుర్గంధంతో వస్తున్నాయని, దీంతో పంటలు పండే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మకల్ ప్రాంతం భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని , దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణం నుండి వాగులోకి వస్తున్న మురికి నీరును మళ్ళించడానికి తగిన చర్యలు తీసుకొని, డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి, ఇక్కడి ప్రాంతంలో రైతులు తమ పొలాలకు వెళ్లడానికి సిసి రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను బొమ్మకల్ ప్రాంత ప్రజల పక్షాన మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ఈ సందర్భంగా కోరారు.

# సర్వేయర్‌ను పట్టుకున్న ఏసీబీ అధికారులు

**-15,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఎల్లారెడ్డిపేట సర్వేయర్ మల్లోజీ నాగరాజు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 31 :** ఎల్లారెడ్డిపేట మండల రెవెన్యూ సర్వేయర్ మల్లోజీ నాగరాజు బాధితుడు ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గంగాపురం మల్లేశం వద్ద 15వేల రూపాయలు లంచం స్వీకరిస్తూ ఎసిబికి రెడ్ హేండెడ్గా శనివారం పట్టుబడ్డాడు.వెంకటాపురం గ్రామానికి చెందిన గంగాపురం మల్లేశం కు చెందిన 476 /ఈ,476 /జిలోని రెండు సర్వే నెంబర్లలోని ఆరు గుంటల భూమిని 20,000 రూపాయలు ఇస్తేనే గాని సర్వే చేయనని నాగరాజు 20వేల రూపాయలు లంచంగా తీసుకొని సర్వే చేశాడని ఇంకా 80,000 రూపాయలు ఇస్తేనే పంచనామా కాపీ ఇస్తా అని రెండు నెలలుగా తిప్పుకొని ఇవ్వటంలేదని గత్యంతరం లేక గంగా పురం మల్లేశం ఏసీబీ అధికారులను ఆశ్రయించి 80,000 వేల రూపాయల నుండి 15 వేల రూపాయలు అడ్వాన్సు గా ఇచ్చి మిగితా రూపాయలు తరువాత ఇస్తానని ఏసీబీకి పట్టించాడు, ఎవరైనా సరే ఏసీబీకి ఏదైనా ఎటువంటి ఫిర్యాదులు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 10 64, కు వాట్సప్ నెంబర్ 9 4 4 0 4 4 6 1 0 6 కు, ఏసీబీ తెలంగాణ పేరుమీద ట్విట్టర్ లేదా ఫేస్బుక్లలో కూడా ఫిర్యాదు చేయవచ్చునని ఏసీబీ అధికారులు తెలిపారు, చంద్రంపేట గ్రామంలో జరుగుతున్న సర్వేయర్ల సమావేశంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిని లంచం తీసుకురావాలని డిమాండ్ చేయడంతో అక్కడికి తీసుకొని వెళ్ళగా ఏసిబి అధికారులు నాగరాజును పట్టుకొని విచారిస్తున్నారు.నాగరాజును అక్కడినుండి ఎల్లారెడ్డిపేట మండల రెవెన్యూ కార్యాలయానికి ఏసీబీ అధికారులు తీసుక వచ్చి ఏసీబీ కోర్టుకు తరలించారు,ఏసీబీ అధికారుల దాడులతో మండలం ఒక్కసారిగా ఉలిక్కి పడ్డట్టయింది.



# న్యాయం కావాలి : బాధితుడు కృష్ణ

**- 'ఎంజీఎం' నిపుణుల నివేదిక కోసం బాధితుడి ఎదురుచూపులు**
**- 'బంధన్' ఘటనపై ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్ట్ వచ్చేదెప్పుడు?**
**- ఐఎంఏ సమక్షంలో తప్పు ఒప్పుకున్న సదరు ఆస్పత్రి వైద్యులు**



**చురకలు ప్రతినిధి,వరంగల్ మే 31 :** తనకు జరిగిన అన్యాయంపై త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని బంధన్ హాస్పిటల్ బాధితుడు కృష్ణ వేడుకుంటున్నారు.గతేడాది బంధన్ ఆస్పత్రిలో తనకు అన్యాయం జరిగిందని.. పలు విభాగాల అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా.. ఇంకా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్జరీ, పోస్ట్ ఆఫ్ కేర్‌లో 'బంధన్'లో జరిగిన క్షమించరాని నిర్లక్ష్యంతో తాను జీవితపు చరమాంకానికి వెళ్లి బయటపడ్డానని వెల్లడించారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు.. కాసుల కాంక్షతో.. వ్యాపార దృక్పథంతో.. సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శిస్తున్నారు.తనకు జరిగిన అన్యాయంపై అధికారులకు కంప్లయింట్ చేసి 8నెలలు దాటుతున్నా కనీస పట్టింపు లేకపోవడం సరికాదని, ఈ లెక్కన వ్యవస్థలో సామాన్యులకు న్యాయం అందడం,తప్పు చేసిన వారిపైన చర్యలు అంతంతమాత్రమేననే భావన ఏర్పడుతోందని పేర్కొన్నారు. పూర్తి వివరాల్లోకెళితే బాధితుడు కృష్ణ తెలిపిన ప్రకారం.. బంధన్ హాస్పిటల్ వైద్యుల నిర్వాకం వల్ల తాను ప్రాణాపాయ స్థితికి వెళ్లి నెలలపాటు మంచానికి పరిమితం అయ్యానని బాధితుడు కృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది జూలై 21న అపెండిక్స్ సమస్యతో బంధన్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన కృష్ణకు..అదే రోజు సాయంత్రం 6 గంటలకు.. 4 గంటల పైనే వైద్యులు ఆపరేషన్ చేశారు. ఈ క్రమంలో పెద్ద పేగుకు రంధ్రం పడటంతో రోగి శరీరం మొత్తం ఇన్‌ఫెక్షన్ స్ప్రెడ్ అయి పరిస్థితి విషమించింది. ఒకరోజు తర్వాత అది గ్రహించిన కుటుంబ సభ్యులు.. వైద్యులను అడగగా.. ఎవరూ స్పందించక పోవడంతో.. ఆపరేషన్ వికటించిందని భావించి.. జూలై 23 రాత్రి వరంగల్ మెడికవర్ హాస్పటల్‌కు తీసువెళ్లారు. అక్కడ వైద్యులు రోగిని చెక్‌చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని సూచించారు. దాంతో ఆ రాత్రే బేగంపేట మెడికవర్ హాస్పటల్‌కి వెళ్లి అడ్మిట్ అయ్యారు.

**పెద్దలతో 'బంధన్'కు బంధాలు..!**

మెడికవర్ ఆస్పత్రికి చేరుకునే సరికి రోగి శరీరం మొత్తం ఇన్ఫెక్షన్ సోకి పరిస్థితి విషమించింది. మరో 6గంటలు ఆలస్యం అయితే ప్రాణానికి ప్రమాదమని అక్కడి సీనియర్ వైద్యులు తెలిపారు.అక్కడ ట్రీట్‌మెంట్ అనంతరం బాధితుడు కృష్ణ తన ఆరోగ్యం కొంత కుదుటపడిన తర్వాత బంధన్ హాస్పిటల్‌కి వెళ్లి తనకు జరిగిన అన్యాయంపై నిలదీశాడు. దానికి వైద్యులు నిర్లక్ష్యమైన సమాధానాన్నిస్తూ తమ వెనుక పెద్దపెద్ద రాజకీయ నాయకులు ఉన్నారని హాస్పటల్ రాజకీయ నాయకులదేనని బెదిరిస్తూ వస్తున్నారు.'మా బంధన్ హాస్పిటల్ ఓపెన్ చేసింది కూడా ఓ మంత్రినే' అని తెలుసుకోవాలని బెదిరించినట్టు బాధితుడు ఆరోపించాడు. తనకు జరిగిన అన్యాయంపై బాధితుడు ఆధారాలతో హన్మకొండ డీఎంహెచ్‌వో కు, ఐఎంఏ వాళ్లకు ఫిర్యాదు చేశాడు. ఐఎంఏ పెద్దల ముందు తాము బాధితుడు కృష్ణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించామంటూ ఒప్పుకున్నారు.కానీ,ఆ హాస్పిటల్ మీద వైద్యులపై చర్యలు తీసుకునే అధికారం తమకు లేదంటూ ఐఎంఏ డాక్టర్లు స్పష్టం చేశారు.

**రిపోర్ట్‌కు ఇంకెంత టైం కావాలో?**

అనంతరం బాధితుడు డీఎంహెచ్‌వోను గతేడాది నవంబర్‌లో సంప్రదించగా..16 డిసెంబర్ 2024న వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్‌కు ఎక్స్‌పర్ట్స్(నిపుణుల) కమిటీ రిపోర్ట్ ఇవ్వాలని కోరారు.కానీ ఎంజీఎం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నివేదిక రాకపోవడంతో బంధన్ హాస్పిటల్‌పై, వారి వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతు న్నామని అధికారులు తెలుపుతున్నారని బాధితుడు కృష్ణ వెల్లడించారు.ఈ ఏడాది కాలంలో బంధన్ హాస్పిటల్‌లో ఇలాంటి ఘటనలు రెండు..మూడు జరిగాయని, అందులో ఓ వ్యక్తి ఇటీవల మృతి చెందారని కృష్ణ వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన ఎంక్వయిరీ పూర్తి చేసి.. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# పౌర హక్కుల దినోత్సవం




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (31) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది.ఈసందర్భంగా గ్రామపంచాయతీ కార్యలయం అవరణం లో పౌరహకుల గురించి రెవెన్యూ అధికారులు గ్రామస్తులకు సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టలపైన అవగాహన పెంచుకోవాలని అదికారులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జునియర్ అసిస్టెంట్ ప్రశాంత్,పంచాయతీ కార్యదర్శి పాలేపు రమేష్, నాయకులు గోఫిడీ లక్పతిరెడ్డి,లోక నరేంధర్ రెడ్డి,కారోబార్ జగన్ ,గంగాధర్,మెహన్, నర్సయ్య, లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో రిటైర్డ్ కార్మికులకు సన్మానం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 31 :** సింగరేణి సంస్థ ఓసిపి వన్ వద్ద ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పలువురు రిటైర్డ్ అవుతున్న కార్మికులను శనివారం సన్మానించారు.ఆర్జీ3ఓసి1 ఆపరేషన్స్ సైట్ ఆఫీసు ఆవరణలో పదవీవిరమణ పొందుతున్న అక్కలదేవి కాళిదాసు, ఎలక్ట్రిషన్ (ఓసిపీస్), ఉత్తమ సేవలు అందించి, యాజమాన్యంచే ప్రశంసించబడిన ఒడ్నాల నరేష్ కుమార్ ఈపీ ఆపరేటర్, మోతుకూరి సాంబయ్య, హెడ్ ఓవర్ మెన్ ను ఐఎన్టియుసి యూనియన్ పక్షాన కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో చేనేత కండువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. యాజమాన్యం ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి జే రాజశేఖర్, మేనేజర్ డి రమేష్, రక్షణాధికారి ఏ కోటయ్య, అధికారులు మోహన్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఏఐటియూసి గని పిట్ కార్యదర్శి డి టి రావు, ఐఎన్టియూసి నాయకులు కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జక్కుల చంద్రయ్య, గంధం శ్రీనివాస్, నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు సేవించడం ఆరోగ్యానికి హానికరం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) మే 31 :** పొగాకు సేవించడంతో ఆరోగ్యం హానికరంగా మారుతుందని ముస్త్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ సెంటర్ ఎమ్ ఎల్ హెచ్ పి రూప అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం లో భాగంగా గ్రామంలో ర్యాలీని వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ ఆయా గ్రామాల్లో పురవీధుల తిరుగుతూ పొగాకు నిషేధించాలని కోరారు. ఈ సందర్భంగా రూపం మాట్లాడుతూ పొగాకు ద్వారా క్యాన్సర్ టీబి వస్తుందని నేడు యువత పొగాకు సేవించి పెడదారిన పడుతున్నారని వారిని నివారించే బాధ్యత వారి తల్లిదండ్రుల పై ఉందని పేర్కొన్నారు. పొగాకు ద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని స్పష్టం చేశారు. యువత పొగాకు జోలికి పోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే .శోభ జె .స్వరూప కే రాజేశ్వరి ఎస్ నీల కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన విఆర్ఏ అశోక్

**-ఇప్పటికి 12 సార్లు రక్త దానం చేసిన విఆర్ఏ ఆశోక్‌ను అబినందించిన తహసీల్దార్ సుజాత**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 31 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన విఆర్ఏ మంగారపు అశోక్ ఇప్పటికి 12సార్లు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శివరాత్రి లక్ష్మిక్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలుకు రక్తం అవసరపడగా అత్యవసర సమయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెకు ఓ పాజిటివ్ రక్తం అవసర పడగా బ్లడ్ బ్యాంకు కు శనివారం వెళ్లి ఓ పాజిటివ్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శం నిలిచారు.ఆపదలో ఉన్న వారికి ఇప్పటికి 12 సార్లు ఓ పాజిటివ్ రక్తం దానం చేసిన విఆర్ఏ ఆశోక్‌ను తహసీల్దార్ సుజాత, ఆర్ఐ శ్రావన్ రెవెన్యూ సిబ్బంది అబినందించారు.

# ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలి

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 31 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు అక్కపెల్లి,బుగ్గ రాజేశ్వర తండా , రాచర్ల బొప్పాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ సంస్థ దశలవారీగా ఇచ్చే ఐదు లక్షల రూపాయలను పొందాలని వారు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రతి పేదవాడు నిర్మించుకోవాలని చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ నిర్వహించి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో ఏంసివైస్‌చైర్మన్ రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ దేవేందర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగ భూమిరెడ్డి , ఏఎంసి డైరెక్టర్ లు గణపతి నాయక్, మెండె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పవిత్ర, సీనియర్ నాయకులు జంకె లచ్చిరెడ్డి, బండారి బాల్రెడ్డి, మాదాసు బాబు, పిట్టల మోహన్, బొప్పాపూర్ లో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ జిల్లా నాయకులు దత్తాద్రిగౌడ్ కొండా పురం శ్రీనివాస్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు నాయకులు పందిళ్ళ లింగం గౌడు,గంట బుచ్చాగౌడు,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మద్దుల శ్రీపాల్ రెడ్డి పుల్లయ్య గారి తిరుపతిగౌడ్ మల్లేశం యాదవ్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, ధ్యాగం లక్ష్మి నర్సు,సాధు భాస్కర్ రెడ్డి , సర్వయ్య గారి పద్మా రెడ్డి,బి పెట్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో 4,766 రైతుల వడ్లు కొనుగోలు

**-సన్న రకం 32,977 క్వింటాళ్లు**
**-దొడ్డు రకం 2,49,831 క్వింటాళ్లు కొన్నాం**
**-బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 31 :** ఎల్లారెడ్డిపేట మండలంలో 4,766 రైతుల సన్న రకం 32,977 క్వింటాళ్లు దొడ్డు రకం 2,49,831 క్వింటాళ్లు కొనుగోలు చేశామని బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ శనివారం ప్రకటించారు.మొత్తం బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో 2,82,808 క్వింటాళ్లు కొనుగోలుచేసి రైస్ మిల్లులకు పంపామన్నారు.ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు విషయంలో వెనువెంటనే స్పందించినటువంటి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కెకె మహేందర్ రెడ్డి కి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అదేవిధంగా డి ఆర్ డి ఓ శశిధర్ సార్ కు డీ ఎస్ ఒ వసంత లక్ష్మి కి సివిల్ సప్లై ఆఫీసర్ రజిత కు కొనుగోలులో సహకరించినటువంటి రైతులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా కొనుగోలులో కీలక పాత్ర పోషించినటువంటి ఏపీఎం మల్లేశం సార్ కు సి సి ,వీవోఏ, బుక్ కీపర్స్,కమిటీ మెంబెర్స్ లకు అదేవిధంగా మాకు రైతులకు సహకరించినటువంటి రైస్ మిల్ యజమానులకు కూడా ధన్యవాదాలు తెలుపుతూ ఐకెపి సెంటర్ నిర్వహించినటువంటి మహిళా గ్రూప్స్ సభ్యులకు లారీ అసోసియేషన్ సభ్యులకు అమాలి సోదరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడీ రామ్ రెడ్డి డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో రాజ్ కుమార్‌కు గుర్తింపు

**-కరీంనగర్ సమాచార పౌర సంబంధాల శాఖ ఎ.డి లక్ష్మణ్ కుమార్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 31 :** ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు.కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.సౌమ్యుడిగా,వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో



పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకుమార్ తో ఉన్న అనుబంధము, ఆత్మీయతను పలువురు అధికారులు, ఉద్యోగులు నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఐ ఏ సత్యనారాయణ డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు పూర్ణచందరు, కనకయ్య, భూమయ్య శంకరయ్య చంద్రయ్య, కరీంనగర్ కార్యాలయ సిబ్బంది శ్రీధర్ శివాని పీ చిట్టమ్మ,ఆయేషా జగన్ బండారి భూమేష్ శ్రీనివాస్ తిరుపతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 31 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన చొక్కి సుశీల కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇటీవల మరణించగా,ఆమే కుమారులు అన్వేష్, శివాన్స్, ఆమె తండ్రి కి తీవ్ర గాయాలు అయ్యాయి.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్‌లో అన్వేష్ చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకొని జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య,చికిత్స పొందుతున్న అన్వేషను మృతురాలి భర్త మహేందర్‌లను పరామర్శించారు.దేవయ్యతో పాటు మున్నూరుకాపు సంఘం జిల్లా కోశాధికారి తడకల దేవరాజు,ప్రతినిధులు ఇప్పపూల లక్ష్మణ్,ఎర్రం మల్లయ్య,తోట శంకర్,రాజన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు చోక్కి కైలాసం, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేల ఆర్థిక సాయం



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 31 :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబీకులను పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీశ్ రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ..గత నెల 27 వ తేదీన కోహెడ మండలం బస్వాపూర్ లో రాంపూర్ క్రాసింగ్ వద్ద ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం సారయ్య బండోజు గణేష్ మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి బీఆర్ ఎస్ పార్టీ తరుపున 5 లక్షల రూపాయల చెక్కులను బస్వాపూర్ లోని వారి ఇట్టివద్దకు వెళ్లి మాజీ మంత్రి హరీశ్ రావు గారు మరియు హుస్నాబాద్ మాజీ ఏమ్మెల్యే సతీష్ కుమార్ తో కలసి వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కుటుంబపెద్దని కోల్పోవడం బాధాకరమని వారి మృతి తీరనిలోటు అని వారి కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## "కెప్టెన్"ను కలిసిన "బోయినపల్లి"



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 31 :** మాజీ ఎంపీ కెప్టెన్‌వి లక్ష్మీకాంతరావు ను మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ శనివారం హుజూరాబాద్ మండలం సింగాపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 27న ఎల్కతుర్తి లో జరిగిన బి ఆర్ ఎస్ రజితోత్సవ సభ విజయవంతమైన విషయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, యువ నేత ఇంద్రనీల్ ఉన్నారు.

# మెడికల్ కాలేజీకి శరీర దానం చేయడానికి ఇద్దరి అంగీకారం

**- ఇద్దరు సింగరేణి మాజీ ఉద్యోగుల ఆదర్శవంతమైన నిర్ణయం**
**- అభినందన పత్రాలను అందజేసిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 31 :** గోదావరిఖనికి చెందిన సింగరేణి రిటైర్డ్ మైనింగ్ సర్దార్ మంతెన రాజలింగయ్య, సింగరేణి డిస్మిస్ కార్మికుడు నూకల గట్టయ్య ఇద్దరు మరణానంతరం వారి శరీరాలను మెడికల్ కాలేజీకి దానం చేస్తామని అంగీకారాన్ని శనివారం ప్రకటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం గోదావరిఖని గాంధీ




చౌక్ చౌరస్తా సమీపంలోని సీఐటీయూ కార్యాల యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీకి దేహాదానం చేయడానికి ముందుకు వచ్చిన ఇద్దరినీ, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందించారు. వీరికి సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాలను సీఐటీయూ అర్జీ -1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరేపెల్లి రాజమౌళి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సీఐటీయూ అర్జీ -1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరేపెల్లి రాజమౌళి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, జాతీయ ప్రచార కార్యదర్శి కే. ఎస్. వాసు, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు, అనుదీప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శశికళ మాట్లాడారు. వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తన దేహాలను దానం చేస్తామని మంతెన రాజలింగయ్య, నూకల గట్టయ్య ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరు మూఢనమ్మకాలను వీడి మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్న వీరిద్దరిని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, అర్జీ-1 కార్యదర్శి మెండ శ్రీనివాస్, ప్రతినిధులు తోట నరహరి, అసరి మహేష్, ఎస్. కే. గౌస్, వేణు గోపాల్ రెడ్డి తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు ఎన్నారై అడ్వయిజరీ కమిటీ

**-ప్రోటోకాల్‌తో అధికారిక ఆహ్వానం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 31 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జూన్ 2న అధికారికంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీకి చెందిన నలుగురి బృందాన్ని ప్రోటోకాల్ తో ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జగిత్యాల జిల్లాకు చెందిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్ లను జగిత్యాల జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలతో పాటు, జూన్ 2న జరిగే వేడుకలకు ఆహ్వానించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సూచిస్తూ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (జీఏడి పొలిటికల్) ఎం. రఘునందన్ రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి రెండేళ్ల కాలపరిమితితో ఎన్నారై అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 10న జి.ఓ. విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీలో వైస్ చైర్మన్‌తో సహా నలుగురు జగిత్యాల జిల్లా వాసులకు చోటు దక్కడం విశేషం.

# దళిత గిరిజన ఆదివాసి జెఏసి కరపత్రం ఆవిష్కరణ

**-స్థానిక సంస్థల ఎన్నికల లోపు అభయ హస్తం ఇస్తే దోస్తీ లేకుంటే కుస్తీ**

**చురకలు ప్రతినిధి కమాన్ మే 31 :** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో డాక్టర్ అంబేద్కర్ పేరున అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశ పెట్టి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు కుటుంబానికి రూ. 12 లక్షలు అందిస్తామని చెప్పిన హామీని స్థానిక సంస్థల ఎన్నికల ముందు అమలు చేస్తే కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తామని లేకుంటే కుస్తీ తప్పదని



దళిత, గిరిజన, ఆదివాసీ జెఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంబేద్కర్ అభయ హస్తం సాధనకోసం జూన్ 26న హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు మధ్యాహ్నం 2 గంటల నుండి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శనివారం హైద్రాబాద్ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొంకూరి సురేందర్ సన్ని, ముత్యపాగ నర్సింగ్ రావ్, సన్ని, కండెల వెంకటేష్, భాదన రఘు, పినపాటి రజని, మారుమళ్ళ మల్లేష్, జవ్వాజి వెంకటేష్ ప్రసాద్, బుల్లెట్ సుజీత్ రావణ్ మేకల, కొంగరీ ముఖేష్, దండు వినోద్ కుమార్, విజయ లక్ష్మి, పినపాటి మధురిమ, మడిపల్లి మొగిలి, బోసెల్లి సురేష్, తగరం శ్రీనివాస్, జగన్నాథం శేఖర్, మడిపల్లి చరణ్ కుమార్, సిలుముల శ్రీనివాస్, కాంపెల్లి నవీన్, కందుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్దుబాటు ఉత్తర్వులతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం

**-సర్దుబాటు విరమించుకోవాలని ఎస్టీయు డిమాండ్**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 31 :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని ఒక పక్క ఆదేశిస్తూ ప్రస్తుతం ఉన్న సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకం కాదని స్టేట్ టీచర్ యూనియన్ (ఎస్టియు) జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ , బైరం హరికిరణ్ విమర్శించారు. శనివారం జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ అభ్యసనా సామర్థ్యాలను పెంచాలని అందుకు ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను లేకుండా చేయడానికి పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఏటేటా తగ్గిపోతుందని, ఈ సంవత్సరం నమోదు పెంపుకోసం సమిష్టిగా కృషి చేద్దామని చెప్పిన విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పాఠశాలలు ప్రారంభం కాకుండానే, విద్యార్థుల నమోదును పట్టించుకోకుండా జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, సంఘాలు కోరుతున్నా పట్టించుకోకుండా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు పేరిట ఇతర పాఠశాలలకు తరలించాలనే నిర్ణయం ప్రాథమిక విద్యా రంగానికి గొడ్డలి పెట్టని, దానిని తక్షణమే విరమించుకోవాలన్నారు. జూలై 31 వరకు ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆగస్టు ఒకటి తరువాత సర్దుబాటు చేయాలని కోరారు. 10 మంది లోపు ఒక ఉపాధ్యాయుడు, 11 నుండి 60 మంది వరకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించడం సరికాదన్నారు. అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 లోపే ఉంటుందని, ఉన్న ఉపాధ్యాయులను తొలగిస్తే తల్లిదండ్రులకు నమ్మకం ఎలా కలుగుతుందో అధికారులు ఆలోచించాలన్నారు. కనీసం 40 వరకు ఇద్దరు, 41 నుండి 60 వరకు ముగ్గురు, 61 నుండి 90 వరకు నలుగురు ఉండే విధంగా నిబంధనలు సవరించాలని ఎస్టియు డిమాండ్ చేసింది. ప్రాథమిక పాఠశాలలను సహజమరణానికి గురిచేసే ఈ సర్దుబాటు ఉత్తర్వులు అర్సి నం. 1267, ఎస్ఈఆర్ -...-1, 2024 తేదీ 28.05.2025 ను, మరియు జిఒ 25 లను సవరణ చేయాలని కోరారు.

# వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం



**చురకలు విలేఖరి వీణవంక మే 31 :** వీణవంక మండలం చల్లూరు, ఎల్బక, మామిడాలపల్లి గ్రామంలలోని రైతులకు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో లో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. కృషి విజ్ఞాన కేంద్రం, రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా. సునీత, డా. శివకుమార్, డా. మహేష్, విస్తరణ విభాగం శాస్త్రవేత్త, ప్రభాకర్ మస్త్య శాస్త్రవేత్త, మండల వ్యవసాయ అధికారి గణేష్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణ్ పాల్గొన్నారు.

# ఆల్ ది బెస్ట్ రోహిత్...

**-నేటి యువతరంకు స్ఫూర్తిగా నిలబడు**
**- అభినందించిన రామగుండం ట్రాఫిక్ ఏసిపి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 31 :** చిన్న వయసులోనే 14 సార్లు రక్తదానం చేయడంతో పాటు తన స్నేహితులను కూడా సమాజ హితం వైపు నడిపించేందుకు కృషి చేస్తూ స్ఫూర్తి పురస్కారం కు ఎంపికైన దేవి లక్ష్మి నరసయ్య - స్రవంతి దంపతుల కుమారుడు దేవి రోహిత్ ను రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన సందర్భంగా రోహిత్ ను అభినందిస్తూ నేటితరం యువతకు స్ఫూర్తిగా నిలబడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో



యువత మంచి వైపు కంటే చెడు వైపే ఎక్కువగా కనెక్ట్ అవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో ఆపదలో ఉన్నవారికి తాను రక్తదానం చేయడంతో పాటు మిత్రులకు సైతం సేవా భావం పురుడుపోస్తున్నందుకు రోహిత్ ను అభినందించారు. క్రీడాకారుడిగా, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా విశిష్ట సేవలందిస్తున్న దేవి రోహిత్‌కు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని భరోసా ఇచ్చారు.

# పని ఒత్తిడి, మానసిక వేదనతోనే చంద్రమౌళి మృతి

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల , మే 31 :** మంచిర్యాల జిల్లా ఇందన్ పల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జగిత్యాల పట్టణానికి చెందిన ఎర్రోజు చంద్రమౌళి పని ఒత్తిడి, మానసిక వేదన,ఆర్థిక ఇబ్బందులతో బుధవారం గుండెపోటు తో మృతి చెందగా శనివారం వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాదిన్నర అయిందని,అప్పటినుండి పంచాయతీ కార్యదర్శులు 24 గంటలు కష్టపడుతూ గ్రామాలలో పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం నుండి బడ్జెట్ రాకపోయినా గ్రామ పంచాయతీ లలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వం నుండి ఒత్తిడి వస్తుండడంతో స్వంతంగా డబ్బులు ఖర్చు చేసి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. గుండెపోటుతో మృతి చెందిన చంద్రమౌళికి ప్రభుత్వం నుండి దాదాపు నాలుగు లక్షల రూపాయలు బిల్లులు రావాల్సి ఉందని, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి, యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో చాలా రోజుల నుండి మానసిక వేదన అనుభవిస్తున్నాడన్నారు. ఓవైపు పని ఒత్తిడి, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన తో చంద్రమౌళి మృతి చెందాడన్నారు. చంద్రమౌళి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లోఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ వెంకటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో ముగిసిన

# చిరుతల రామాయణం నాటక ప్రదర్శన



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 31 :** చిరుతల రామాయణం నాటక ప్రదర్శనలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇందుర్తి కళాకారులు భార్య భర్తలు పులి కిషన్ అంజలి ఇద్దరు రాముడు సీత వేషధారణలో ఆట,పాట మాటతో ప్రజలను ఎంతగానో ఆకట్టు కుని ఆలోచింపజేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శ్రీరామ బ్రహ్మంగారి భక్తమండలి కళాబృందం కళాకారుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రదర్శించిన చిరుతల రామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. మూడు రోజుల పాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం,రావణ వృధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలను చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దల కు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్ర మాన్ని కళాకారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అందే స్వామి, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,కళాకారులు గట్టు లచ్చయ్య,పులి కిషన్, చింతపూల కనకయ్య,జంగ కొమురయ్య,పులి అంజలి, చింతపుల ఈశ్వరయ్య,గుడికందుల రాములు,గట్టు భాస్కర్,గట్టు మొగిలి,చింతపూల రవీందర్ చింతపూల సాయిలు చింతపుల రమేష్,శంకర్,కుట్ల మొగిలి కుట్ల కొమరయ్య,జంగ నరసయ్య,భీమర లక్ష్మణ్,గట్టు జనార్ధన్,గట్టు రిషి గౌడ్,బుర్ర కుమారస్వామి,సంపత్, నరసయ్య,తదితరులు వివిధ రకాల వేషధారణలో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు.

# శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

**-ఆర్జీ-3, ఎపిఎ జియం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 31 :** సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక విటిసి లోని స్కిల్ డెలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించిన ఉచిత కంప్యూటర్, డిటిపి నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ లను అందశేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యా భివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సిఎస్ఆర్ లో బాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్కిల్ డెలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో సుమారు 38 కోర్సు లలో శిక్షణ ఇవ్వడం జరుగు తుందనీ, వీటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం లు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు బెంజిమెన్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 31 :** భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుంచి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆర్ శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గ్రామాల వారిగా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఏవైన భూ సమస్యలు ఉన్నట్ల యితే రెవెన్యూ సదుస్సులలో రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించాలని, ఇట్టి విషయాన్ని మండల ప్రజలు గమనించి, సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల వివరాలు. మొక్కట్రావు పేట, శాఖాపూర్ : జూన్ 3,4న, కిష్టరావు పేట, సంకెన పల్లి : జూన్ 5,6న, ముత్తునూర్,పైడిపల్లి : జూన్ 9,10న, చెగ్యం, రాంనూర్ : జూన్ 11,12న, స్తంభంపల్లి,బీరుసాని : జూన్ 13,16న, కప్పరావుపేట,జగదేవ్ పేట : జూన్ 17,18న, వెల్గటూర్ లో జూన్ 19,20న ప్రత్యేక అధికారి ఆర్డీఓ సమక్షంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శేఖర్ తెలిపారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 31 :** జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ సి. రత్న పద్మావతి శనివారం జగిత్యాలలోని స్పెషల్ సబ్ జైలు సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందుతున్న సౌకర్యాల పై ఆరాతీశారు మరియు వారికీ కలిగే అసౌకర్యల గురించి అడిగి తెలుసుకోగా, వారు ఏలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వారికి ఉచిత న్యాయం గురించి వివరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా స్థోమత లేని ముద్దయిలకు ప్రభుత్వం తరుపున ఉచిత న్యాయసహాయం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే. చంద్ర మోహన్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పి. సతీష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. విజయ్ కృష్ణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జిల్లా కోర్టు సూపరింటెండెంట్స్ షఫీ ఉద్దీన్, ఆర్. శ్రీనివాస్ మరియు జైలు సిబ్బంది, డిఎల్ఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన కోర్టు ఉద్యోగికి సన్మానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 31 :** జగిత్యాల జిల్లా కోర్టులో ప్రాసెస్ సర్వర్ గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ పొందిన తోకల రాజు ను జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి, కోర్టు ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రామడుగు శ్రీనివాస్ ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సూపరిండెంట్ షఫీ ఉల్లా బేగ్, శైలజ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.